

## వేడుకగా స్మార్ట్ కిడ్జ్ పాఠశాల వార్షికోత్సవం

4

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
ఆదివారం 24, మార్చి 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న మోడీ



- కేజీవాల్ అరెస్టుపై వామపక్షాల నిరసన
- విపక్షాలపై దాడే మోడీ లక్ష్యమన్న నేతలు

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి: ప్రజాస్వామ్యాన్ని మోడీ ప్రభుత్వం ఖూనీ చేస్తుందని ప్రశ్నించే వారిని, విపక్ష నేతలను మోడీ లక్ష్యంగా ఎంచుకుని పని చేస్తున్నారని వామపక్షాల నేతలు ఆరోపించారు. ఢిల్లీ ముఖ్యమంత్రి మిగతా 2లో..



## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

ఖమ్మం కలెక్టరేట్, మార్చి 23, కెరటం న్యూస్: పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌళిక వసతుల కల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శనివారం కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభితో కలిసి, ఖమ్మం మిగతా 2లో..

## భగత్ సింగ్ జీవితం యువతకు ఆదర్శం

- ప్రజా సంఘాల ఐక్యవేదిక ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భారీ కాగడాల ప్రదర్శన

5 లో






## హెూలీ రంగేళి.. త్రివేణి

5 లో

## ఎన్నికల నిర్వహణపై అవగాహన ఉండాలి



ఖమ్మం కలెక్టరేట్, మార్చి 23, కెరటం న్యూస్ : లోక్ సభ ఎన్నికలకు సంబంధించిన విధి విధానాల గురించి ప్రభుత్వ అధికారులు, సిబ్బంది అవగాహన కలిగివుండాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. శనివారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అధికారులు, సిబ్బందికి ఎన్నికల పట్ల అవగాహన కార్యక్రమం మిగతా 2లో..

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న మోడీ

(మొదటిపేజీ తరువాయి..)

కేజ్రీవాల్ అరెస్టుకు నిరసనగా సిపిఐ, సిపిఎం, సిపిఐ(ఎంఎల్) మాస్టైన్, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఖమ్మం పాత బస్టాండ్ సెంటర్లో శనివారం నిరసన, ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి వచ్చేందుకే విపక్షాలపై మోడీ దాడి చేస్తున్నారని ఈడి, సిబిఐ ద్వారా అక్రమ కేసులు బనాయిస్తున్నా రని ఆరోపించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో అవినీతి లేదా అని ఆయన ప్రశ్నించారు. కేవలం ఎన్నికల్లో లబ్ది పొందేందుకే అక్రమ కేసులు బనాయిస్తున్నారని ప్రసాద్ తెలిపారు. అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను రాజకీయ సంస్థలుగా మార్చి బిజెపి అనుకూల చర్యలు తీసుకునేవిధంగా మోడీ ప్రోత్సహిస్తున్నారని ప్రసాద్ తెలిపారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో మునుపెన్నడు లేనివిధంగా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. సిపిఎం జిల్లా నాయకులు యర్రా



శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వం సిబిఐ, ఈడి ముసుగులో విపక్ష ఆరోపించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఏ ఒక్కరినైనా అరెస్టు చేశారా అని కోటాను కోట్ల డబ్బును గుత్తేదారులు, కార్పొరేట్ సంస్థల నుంచి -నేతలపై దాడి చేస్తుందన్నారు. ఇది కేవలం రాజకీయ లబ్ధి కోసమే ఈ దాడి జరుగుతుంది తప్ప అవినీతి వెలికి తీసేందుకు కాదని శ్రీకాంత్ - తీసుకున్న ప్రభుత్వం బిజెపి నేతలను మాత్రం విస్మరిస్తుందన్నారు. ఇప్పుడు నేతలను వదిలి విపక్ష ముఖ్యమంత్రులపై ఈడి, సిబిఐలను - వదిలిందని భవిష్యత్తులో ఏవిపక్ష నాయకున్ని బిజెపి ప్రభుత్వం బయట తిరగనివ్వబోదన్నారు. సిపిఐ (ఎంఎల్) మాస్టైన్ జిల్లా కార్యదర్శి -గోకినేపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నియంతను మించిన మోడీ తన దుశ్చర్యలతో నాల్గవ సారి అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కేజీవాల్ను అరెస్టు చేయడం ద్వారా విపక్ష నేతలను భయపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కేజీవాల్ను తక్షణం విడుదల చేయకపోతే దేశ వ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని వామపక్ష నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ నాయకులు పోటు కళావతి, సిహెచ్ సీతామహాలక్ష్మి, మేకల -శ్రీనివాసరావు, దొండపాటి రమేష్, పగడాల మల్లేష్, తాటి నిర్మల, నానబాల రామకృష్ణ, ఇటికాల రామకృష్ణ, శ్రావణ్, లక్ష్మణ్, సిపిఎం నాయకులు రమేష్, మీరా, ఆవుల వెంకటేశ్వర్లు, రామయ్య, మలీదు నాగేశ్వరరావు, సివై పుల్లయ్య, శిరోమణి, తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ జీవితం యువతకు ఆదర్శం

**ఖమ్మం, మార్చి 23, కెరటం న్యూస్:** భగత్ సింగ్ జీవితం యువతకు స్ఫూర్తి దాయకం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల 93వ వర్ధంతి సందర్భంగా ప్రజా సంఘాల ఐక్యవేదిక ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య భవనం నుంచి పాత మున్సిపల్ కార్యాలయం వరకు భారీ కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా నాయకులు ఎర్ర శ్రీకాంత్, ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, వృత్తి సంఘాల నాయకులు అంజయ్య, లింగయ్య మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా, దేశం కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధపడి ఉరికంబాన్నే ముద్దాడిన విప్లవ యువకిశోరాలు భగత్‌సింగ్, రాజ్‌గుర్, సుఖదేవ్‌లు, ఆ వీరుల త్యాగానికి నేటికి 93 ఏండ్లు అన్నారు. భిన్న మతాలు గల లౌకిక దేశాన్ని కేంద్ర ప్రభుత్వం "ఒకే దేశం - ఒకే మతం"గా చేయాలాని కుట్ర పన్నుతున్నారని అన్నారు. ఏం మాట్లాడాలో, ఏం తినాలో, ఎలా ఉండాలో ఆంక్షలు విధిస్తూ వారిదే దేశభక్తి అన్నట్టు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. "మతతత్వం వలసపాలన కంటే ప్రమాదం" అని భగత్‌సింగ్ వ్యాఖ్యానించాడు. కానీ భగత్‌సింగ్ ఆశయాలకు విరుద్ధంగా బీజేపీ ఈనాడు సీఏఏ, ఎన్ఆర్సీ, ఎన్పీఆర్‌లను తీసుకు వచ్చిందన్నారు. ఈ చట్టాలకు వ్యతిరేకంగా ప్రతిఘటిస్తున్న వారందరిని దేశ ద్రోహులుగా చిత్రీకరిస్తూ దాడులు చేస్తోందన్నారు. కేంద్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు వై విక్రం, ఎస్ నవీన్ రెడ్డి, దొంగల తిరుపతిరావు, రమ్య, ఎం.ఏ.జబ్బర్, సుదర్శన్, నాగ సులోచన, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎర్ర శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా నాయకులు ఎస్.కె.వి.ఏ. మీరా, వాసిరెడ్డి వరప్రసాద్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సుధాకర్, జీఎంపిఎస్ జిల్లా నాయకులు కోటేశ్వరరావు, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు సదానందం, సంగయ్య, ప్రతాపనేని వెంకటేశ్వరరావు, హరినాయక్, ఎల్లంపల్లి సందీప్ (అమెరికా), డివైఎఫ్ఐ నాయకులు నాగరాజు, కూచిపూడి నరేష్, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణపై అవగాహన ఉండాలి

(మొదటిపేజీ తరువాయి..)

నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అధికారుల ఒదరూ నిబంధనలను పాటించాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్క అధికారి వారి శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులతో సమావేశం నిర్వహించి, ఎన్నికల నియమావళిని తెలియజేయా లని, ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళి పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. సి-విజిల్ యాప్ గురించి ప్రజల కు అవగాహన కల్పించాలని తెలిపారు. సి-విజిల్ యాప్ ద్వారా చేసిన ఫిర్యాదు లు గోప్యంగా ఉంచబడతా యని, ఎన్నిక లకు సంబంధించి ఎటువంటి సంఘట నలు జరిగిన ఫోటోలు, వీడియోలతో సహా సి-విజిల్ యాప్ లో అప్లోడ్ చేయవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, మాస్టర్ ట్రైనీ కొండపల్లి శ్రీరామ్, అసిస్టెంట్ మాస్టర్ ట్రైనీ మదన్ గోపాల్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

(మొదటిపేజీ తరువాయి..)

అర్బన్ మండలం బల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలాజినగర్ యూపీహెచ్ కాలనీలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఖానాపురం లోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలను సందర్శించి, పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్, రన్నింగ్ వాటర్ తో టాయిలెట్ తదితర అన్ని మౌళిక సదుపాయాలు వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కాంపౌండ్ వాల్ లేని పోలింగ్ కేంద్రాల పాఠశాలలకు వెంటనే నిర్మించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒకే లోకేషన్ లో ఒకటికి మించి ఎక్కువ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ఉన్నచోట, క్యూ రద్దీ, భద్రతా సమస్యలు తలెత్తకుండా



వేర్వేరు బ్లాకులో పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రం లోపల ఫ్యాన్లు, లైట్లు వుండేలా, కేంద్రం వెలుపల వెలుతురు వుండేలా లైటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. ఓటర్లకు, పోలింగ్ సిబ్బంది కి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా నగరపాలక సంస్థ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, మండల విద్యాధికారి శ్రీనివాసరావు, డిఇ ధరణి, రామకృష్ణ, అధికారులు తదితరులు ఉన్నారు.

# కలెక్టర్‌కు సన్మానం



**ఖమ్మం కలెక్టరేట్, మార్చి 23, కెరటం న్యూస్:** శ్రీ శ్రీ సర్కిల్ వద్ద 504 సర్వే నెంబర్ లో గల 3.10 ఎకరాల భూమి 1966 సంవత్సరంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం పేరున ఉండగా, అట్టి భూమి అన్యాక్రాంతం అయినది. అట్టి దానిని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ప్రత్యేక చొరవతో సర్వే, రికార్డుల పరిశీల న చేయించి, తిరిగి ఆంజనేయ స్వామి పేరున చేయడం జరిగింది. దీనికి కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలుపుతూ, టేకులపల్లి గ్రామ రైతులు శనివారం నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ ను సన్మానించారు. ఈ సందర్భంగా పొదిళ్ల పెద్ద పాపారావు, పొదిళ్ల నర్సింహారావు, దురిశెట్టి వెంకన్న, ధనియాకుల నాగేశ్వరరావు, పెద్ది నాగులు, చింతల ఉపేందర్, పొదిళ్ల బిక్షం తదితరులు వున్నారు.

# ఉద్యమ స్ఫూర్తి ప్రదాత భగత్ సింగ్

- యువతరానికి మార్గదర్శి : బాగం
- భగత్ సింగ్కు ఘన నివాళి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** నూనూగు మీసాల ప్రాయంలో ఉరి తాడును ముద్దాడిన భగత్ సింగ్ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత అని సిపిఐ జాతీయ – సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. తొమ్మిదేళ్ల స్వాతంత్ర్య పోరాటంతోనే శతాబ్దాల కీర్తిని సొంతం చేసుకున్న భగత్ సింగ్ అప్పటికీ, ఇప్పటికీ ఎప్పటికైనా మరువలేని మహోన్నత ఉద్యమనేత అన్నారు. భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్లో ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్సింగ్, రాజగురు, సుఖ్ దేవ్ ల చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా –నివాళు లర్పించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ 14 ఏళ్ల ప్రాయంలో స్వాతంత్ర్య ఉద్యమంలో అడుగుపెట్టిన భగత్ సింగ్ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించారన్నారు. యుక్త వయస్సులోనే ఆయన ఇచ్చిన సందేశం స్వాతంత్ర్య ఉద్యమానికి కొత్త ఊపును, రూపును తీసుకొచ్చిందన్నారు.



సహాయ నిరాకరణోద్యమాన్ని గాంధీజీ నిలుపుద ల చేయడాన్ని అప్పుడే భగత్ సింగ్ నిరసించారని సైమన్ కమిషన్కు వ్యతిరేకంగా జరిగిన ఆందోళ నలో లాలాలజపతిరాయ్ పై దాడిని నిరసిస్తూ బ్రిటిష్ పార్లమెంటుపై బాంబులు వేయాలని నిర్ణయించుకున్నారన్నారు. నవజీవన్ భారత్ సభ అనే ఒక మిలిటెంట్ సంఘాన్ని స్థాపించి యువత స్వాతంత్ర్య ఉద్యమం వైపు నడిచేలా – ఆకర్షించారన్నారు. ఇప్పుడు సమాజంలోని కొన్ని వికృత రూపాలను ఆనాడే భగత్ సింగ్ ప్రజలకు తెలియజేస్పారన్నారు. కుల, మతాలు –సంపన్ను ల సృష్టేనన్న భగత్ సింగ్ కుల, మతాలకు అతీతంగా సమసమాజ నిర్మాణం సాగించాలని పిలుపునిచ్చారు. కొద్ది నిమిషాల్లో తమ ప్రాణాలు పోతున్నాయని తెలిసినా అత్యంత ధైర్యంగా దేశభక్తిని వెల్లడించిన భగత్సింగ్ 23 ఏళ్ల చిరు ప్రాయంలోనే ఉరి తాడును ముద్దాడరన్నారు. ప్రస్తుతం కులోన్మాదం, ఆర్థిక ఉన్మాదం ఈ దేశా న్ని పట్టిపీడిస్తున్నాయన్నారు. కుల ఉన్మాదాన్ని రెచ్చగొట్టడం ద్వారా లేదంటే రిటైల్, టోకుగా కొనుగోలు చేసి అధికారాన్ని చేపట్టాలని కొన్ని రాజకీయ పార్టీలు చూస్తున్నాయని దీనికి వ్యతిరే కంగా యువత ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, ఎస్ కె జానిమియా,శింగు నర్సింహారావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, రావి – శివరామకృష్ణ, మేకల శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, ప్రజా సంఘాల బాధ్యులు గాదె లక్ష్మి నారాయణ, పోటు పూర్ణచంద్రావు, మద్దోజు శ్రావణ్, ఉపేందర్, శ్రీనాథ్, మహేష్, చందులాల్ నాగులమీరా, వంశీ, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ



**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి:**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక శాఖ విద్యుత్ ప్రణాళికా శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన 8 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన చెక్కులను మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు శనివారం నాడు అందజేసినారు చెక్కులు అందుకున్న వారిలో కంభం సునీతకు 24000 వేల రూపాయలు సూరబోయిన వినాయకు 35 వేల మార్క పూడి నవ్యకు 55000 వేలు బైరు పర్వతాలకు 35 వేల రూపాయలు కంభం మాధవకు 19,000 వేల రూపాయలు దేవర అచ్చమ్మకు 17వేల రూపాయలు కామిశెట్టి శివరామకృష్ణ కు 30 వేల రూపాయలు చెక్కులను అందుకున్నారు ఈ కార్యక్రమంలో8 నాగేశ్వరరావు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ సర్పంచ్ కంభం వీరభద్రం మండల కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య కాంగ్రెస్ నాయకులు ముత్తినేని వెంకటేశ్వరరావు కంభం నాగేశ్వరరావు కంభం నాగయ్య వెచ్చ మంగయ్య తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా లబ్ధిదారులు మల్లు భట్టి విక్రమార్కకి కృతజ్ఞతలు తెలియజేసినారు.

## సేవ్ డెమోక్రసీ

- సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి



**ఖమ్మం, మార్చి 23, కెరటం న్యూస్:** పోరాట యోధుడు, అమరజీవి భగత్ సింగ్ 93వ వర్ధంతి సభను సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జరపాలని యిచ్చిన పిలుపులో భాగంగా శనివారం ఖమ్మం నగరంలోని పాత బస్టాండు సెంటర్ వద్ద ఉన్న భగత్ సింగ్ విగ్రహం వద్ద భగత్సింగ్ వర్ధంతి కార్యక్రమం జరిగింది. రైతు సంఘాల రాష్ట్ర నేతలు భాగం హేమంతరావు, మాదినేని రమేష్, ఆవుల వెంకటేశ్వర్లు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజ్యాంగంపై దాడికి ప్రయత్ని స్తున్నదని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ అన్ని వర్గాల ప్రజల పైన దాడులు కొనసాగి స్తుందని, ఈ దాడులు ప్రధానంగా దళితులు, గిరిజనులు, మహిళలు, మైనార్టీల పైన జరుగుతున్నాయని, ఈ కాలంలో వీరిపై దాడు లు విపరీతంగా పెరిగిపోయాయని అన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో "సేవ్ డెమోక్రసీ" అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్ళి ప్రజలకు బిజెపి ప్రభుత్వ అకృత్యాలను తెలియజెప్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వడం లేదని, మద్దతు ధర కావాలని ప్రశ్ని స్తూ ఉద్యమిస్తున్న రైతులపై కాల్పులు జరపట ం హేయమైన చర్య అని అన్నారు. భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో రైతులు వారి హక్కుల కోసం పోరాటం చేయాలని కోరారు. భగత్ సింగ్ను ఆదర్శంగా తీసుకొని రైతులు, ప్రజా స్వామికవాదులు ముక్తకంఠంతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపైన పోరాటం చేయాలని, రైతు చట్టాలకు వ్యతిరేక ంగా, కనీస మద్దతు ధరపై చివరికంటా పోరాటాన్ని కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మలీదు నాగేశ్వరరావు, కుటుంబరావు, రమేష్, నాయకులు నవీన్రెడ్డి, మనోహర్, మీరా తదితరులు పాల్గొన్నారు.

## గార్లలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా పోషణ పక్వాడ్ కార్యక్రమం



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** శనివారం గార్ల మండల కేంద్రంలోని రైతు వేదికలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అధికారులు సిడిపిఓ మారపల్లి ఎల్లమ్మ, డి డబ్ల్యు ఓ విజయలక్ష్మి, సూపర్వైజర్ లు సంపూర్ణ, గోపమ్మ, చైల్డ్ హెల్ప్ లైన్ అధికారులు కళ్యాణి సాయి చంద్ ఆర్ బి ఎస్ కె డాక్టర్ లు ఘనంగా పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ఎక్కువగా ఐరన్ ఉన్న ఆహార పదార్థాలు ఆకుకూరలు పండ్లు మాంసకృతులు ఎక్కువగా తీసుకోవాలని గర్భిణీ స్త్రీల బిడ్డ పుట్టిన గంటలోపు తల్లి ముర్రు పాలు తాగించాలని ఎత్తైన ప్రదేశాలు ఏక్క కూడదని సూచించారు, చైల్డ్ హెల్ప్ లైన్ అధికారులు మాట్లాడుతూ మీ పరిసర ప్రాంతాలలో జరిగే బాల్యవివాహాలను నిర్మూలించాలని, తల్లితండ్రులు లేని అనాథ పిల్లల గురించి 1098 చైల్డ్ హెల్ప్ లైన్ కు ఫోన్ చేసి సమాచార అందించాలని కోరారు అనంతరం బాలింతలకు శ్రీమంతాలు , చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేశారు, అనంతరం అంగన్వాడి టీచర్లందరూ తమ పరిసర ప్రాంతాలలో ఉన్న చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతల సంరక్షణ కై కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కృష్ణకుమారి పద్మ సుజాత కనకతార సరిత నేల విక్టోరియా వసంత రుక్కమ్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

## భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్దేవ్ ల ఆశయాలను కొనసాగిద్దాం..



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గార్ల మండల కేంద్రంలో స్థానిక రైల్వేస్టేషన్ ఆవరణలో ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్ మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం 23 ఏళ్లకే తన ప్రాణాల్ని నవ్వుతూ వదిలేసిన భగత్ సింగ్ వర్ధంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే అధికా రికంగా నిర్వహించాలని భగత్ సింగ్ కు భారతరత్న ప్రకటించాలని, నిరుద్యోగ యువత కోసం భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ ఏర్పాటు చేయాలని, భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని, దేశం కోసం ప్రాణాలర్పించిన వారికి సరయిన గౌరవాన్ని దక్కించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.రానున్న ఎన్నికల్లో యువత ముందుండి మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించా లని అన్నారు.భగత్ సింగ్ చరిత్రని పాఠ్య పుస్తకాలలో లిఖించాలని అన్నారు.మహనీయులకు అరుదైన గౌరవం అందించే విధంగా ప్రభుత్వాలు మంచి పాత్ర పోశించా లని అన్నారు. భగత్ సింగ్ విగ్రహాన్ని టాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో శరత్, కుమార్,ఉదయ్, ప్రతాప్, క్రాంతి, కార్తీక్, పాల్గొన్నారు.

## బిచ్చాల ధనమూర్తి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ తాతా మధు



**ముదిగొండ, కెరటం న్యూస్ ప్రతినిధి:** వల్లభి గ్రామంలో బిచ్చాల ధన మూర్తి గారి కుమారుడు బిచ్చాల అనిల్ మరణించటంతో వారి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూధన్, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, ముదిగొండ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మా రెడ్డి, పోట్ల ప్రసాద్, బిచ్చాల తిరుమలరావు మరియు ఇతర మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ వేమిరెడ్డి అయ్యప్ప రెడ్డికి సన్మానం



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** బోడెపూడి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక బోడేపూడి భవన్ నందు వేమిరెడ్డి.అయ్యప్ప రెడ్డికి సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బోడేపూడి సేవా సంస్థ నిర్వాహకులు శీలం నరసింహారావు మండల పనింద్రకుమారి మాట్లాడుతూ బోడెపుడి సేవా సంస్థ ఆధ్వర్యంలో షుగర్ బిపి మరియు కంటి సమస్యల పై ప్రతి నెల చివరి శనివారం మరియు 100 రూపాయలకే నెల రోజులకి సరిపడా మందులు అందించడం జరుగుతుంది. ఈ వైద్య సేవలను పర్యవేక్షిస్తూ పేషెంట్లకు అందుబాటులో ఉంటూ బోడెపుడి సేవా సంస్థకు పూర్తి సాయ సహకారాలు అందించారని నిస్వార్థంగా సేవలు అందించిన డాక్టర్ గారి సేవలకు బోడేపూడి సేవా సంస్థ సన్మానం చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మంద సైదులు తేలపోలు రాధాకృష్ణ, పడకంటి మురళి ,మద్దాల ప్రభాకర్, తొర్లికొండ రామకిషోర్, తలుపుల సాంబయ్య, బోడేపూడి శేషగిరిరావు, సక్కుర్తి సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం




**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** మార్చి 24 సందర్భంగా మధిర సివిల్ హాస్పిటల్ నందు క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రెండు వారాలకు మించిన దగ్గు, తరచూ జ్వరం రావడం, చాతి నొప్పి రావడం, బరువు తగ్గడం, ఆకలి మందగించడం, ఇలాంటి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే మధిర ప్రభుత్వ ఆసుపత్రి నందు ఉచితంగా కళ్లపరీక్ష చేయించుకోవాలని జబ్బు నిర్ధారణ అయినట్లయితే ఉచితంగా మందులు మరియు పౌష్టిక ఆహార నిమిత్తం వారికి 500 రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని దెందుకూరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి పృథ్వి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ సందీప్ శైలజ ఏఎన్ఎం సంధ్య, కౌన్సిలర్ సల్మాన్ రాజ్ ల్యాబ్ టెక్నీషియన్ శీను రాజు జానీ , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీల వేతనాలు వెంటనే చెల్లించాలి

- **ఆదివాసి సంక్షేమ పరిషత్ డిమాండ్**

**కెరటం న్యూస్ మార్చి 23 దుమ్ముగూడెం:** అచ్చుతాపురం గ్రామ పంచాయతీ లో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకి నెలలు తరబడి చేసిన పని డబ్బులు చెల్లించడంలో ప్రభుత్వం అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని ఉపాధి హామీ పథకం చేసిన పనుల కూలి డబ్బులను వెంటనే చెల్లించాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లు దొర డిమాండ్ చేశారు శనివారం ఆయన ఆదివాసి సంక్షేమ పరిషత్ కమిటీ సభ్యులు ఉపాధి పనులు చేస్తున్న పని ప్రదేశాలను



సందర్శించి కూలీల సమస్యలు అడిగి తెలుసు కున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలు ఇంటి నిత్యవసరాల కు ఆసరుగా ఉపాధి హామీ పనులకు ఇచ్చే నగదు అవసరాలను తీరుస్తాయని పొద్దున్నే లేవగానే ఉపాధి హామీ పనులకు గ్రామ కూలీలు ఆశగా వెళ్లి పనులు చేస్తున్న తరుణంలో ఇంతవరకు ఉపాధి హామీ అధికారులు కూలీ డబ్బులు చెల్లించే పరిస్థితి చేయలేదని ఆరోపించారు ఉపాధి హామీ కూలీల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులతో గడుస్తున్నాయని అవేదన వ్యక్తం చేశారు గతంలో కూడా పనిచేసిన ఉపాధి హామీ కూలి డబ్బులు కూలీలు వదిలేసుకున్న సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు గత ప్రభుత్వ పాలనలో ప్రతి వారం ఉపాధి హామీ కూలీలు డబ్బులు వచ్చేవని ఇప్పుడు పని చేసి వారాలు దాటుతున్న డబ్బులు రావట్లేదని అన్నారు ఇప్పటికైనా ఉపాధి హామీ పని చేసిన కూలీల పాత బకాయిలు త్వరగా చెల్లించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు తెల్లం వెంకటేష్ దుర్గారావు తాటి నర్సింగ్ రావు తది తరులు. పాల్గొన్నారు

# భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ఉద్యమించాలి

- **సిపిఐ(ఎం) జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరావు**

**కెరటం న్యూస్ నేలకొండపల్లి:** విప్లవ కెరటం భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ప్రజా సమస్యలపై ఉద్యమించాలని సిపిఐ(ఎం) జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో డివైఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం



డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు బొడ్డు మధు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ నేటి యువత గంజాయి మద్యం, పొగాకు ఇతర మత్తు పదార్థాలకు అలవాటుపడి విలువైన తమ జీవితాలను అర్ధాంతరంగా ముగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశాభివృద్ధిలో యువశక్తి అత్యంత కీలక పాత్ర పోషిస్తుంది అన్నారు. అటువంటి ఆయుధం లాంటి యువత మాదకద్రవ్యాలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి జీవితంలో విజయాలు సాధించాలన్నారు. నిత్యం అధ్యయనం అనేది విద్యార్థి, యువతను సరైన మార్గంలో నడిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నరసింహారావు, దుగ్గి వెంకటేశ్వర్లు, పగిడికత్తుల నాగేశ్వరరావు, కట్టెకోల వెంకన్న, మందడపు మురళీకృష్ణ, ఎడ్ల తిరుపతిరావు, తెల్లమేకల శేషుబాబు, దండా సూర్యనారాయణ, చింతలపాటి భాస్కర్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి రాసాల నవీన్, ఎలమద్ది లెనిన్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# హెూలీ రంగేళి.. త్రివేణి

**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్:** రంగుల పండుగ హెూలీ వచ్చింది. పరస్పరం రంగులు పూసుకుంటూ ఆనందంగా జరుపుకునే పండుగల్లో హెూలీ ఒకటి హెూలీ సందర్భంగా ప్రజలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తారు ఈ సందర్భంగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ఈరోజు ముందస్తుగానే హెూలీ వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ హెూలీ పండుగ సందర్భంగా వాడే రంగులు రసాయన రహితంగా పర్యావరణహితంగా శరీరానికి హాని కలిగించనివిగా ఉండాలని అన్నారు రసాయనాలు కలిపిన రంగులు వాడడం వల్ల చర్మ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని కాబట్టి తల్లిదండ్రులు పిల్లలు వాటిపై అప్రమత్తత కలిగి ఉండాలని ఆనందంగా పర్యావరణహితంగా హెూలీని జరుపుకోవాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ



హెూలీ పండుగ వివిధ రంగుల మిశ్రమమని మనిషి జీవితంలో ఉండే అనేక రకాల అంశాలకు ఈ రంగులు ప్రత్యేకంగా నిలుస్తాయని అన్ని రంగులు కలిసిన ఇంద్రధనస్సు ఎంత అందంగా ఉంటుందో మానవ జీవితం కూడా అంత అందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# వేడుకగా స్మార్ట్ కిడ్జ్ పాఠశాల వార్షికోత్సవం

- హాజరైన మేయర్ నీరజ, ఫెమా కన్వీనర్ ముస్వా, ట్రస్మా కాంతారావు.
- ఆకట్టుకున్న అయోధ్య రామాలయ ప్రతిష్టాపన నృత్య రూపకం.
- హుషారెత్తించిన విద్యార్థుల నృత్యాలు.





**ఖమ్మం, మార్చి 23:** స్మార్ట్ కిడ్జ్ పాఠశాల 12వ వార్షికోత్సవం స్థానిక సప్తపది ఫంక్షన్ హాల్లో శనివారం రాత్రి వేడుకగా జరిగింది. తొలుత నగర మేయర్ పూనకొల్లు నీరజ, ఫెమా కన్వీనర్ ముస్వా శ్రీనివాసరావు, పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య, ట్రస్మా జిల్లా అధ్యక్షులు కాంతారావు, విద్యావేత్త నాగప్రవీణ, పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య జ్యోతి ప్రజ్వలన చేశారు. విద్యార్థుల స్వాగతం నృత్యంతో ప్రారంభమైన ఈ వార్షికోత్సవ సభలో పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య అధ్యక్ష ఉపన్యాసంలో మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా తమ పాఠశాలలో విద్యార్థులను ఆల్రౌండర్లుగా తీర్చి దిద్దుతున్నామని తెలిపారు. చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతికం, ఇన్స్పైర్ సైన్స్ ఎక్స్పో, పర్వదినాల నిర్వహణ, మహనీయుల ఉత్సవాలు, ఒలంపియాడ్ పోటీ పరీక్షల్లో విద్యార్థులను నిరంతరం ప్రోత్సహిస్తున్నామన్నా రు. తల్లిదండ్రులు అందిస్తున్న ప్రోత్సాహంతో పాఠశాలను ఆధునిక పరిజ్ఞానంతో తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ముఖ్యఅతిథి నగర మేయర్ పూనకొల్లు నీరజ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకొని ఉన్నతంగా ఎదగాలని కోరారు. తల్లిదండ్రులకు, పాఠశాలకు గౌరవాన్ని ఇనుమడింప చేయాలని వివరించారు. చిన్నారుల తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుకే పరిమితం చేయకుండా అన్ని అంశాలలో ప్రోత్సహించాలని కోరారు. సెల్ ఫోన్లకు పిల్లలను దూరంగా ఉంచి సహజమైన ఆటల్లో పాల్గొనేలా ప్రోత్సహించడం ద్వారా శారీరకంగా, మానసికంగా పిల్లలు ఉత్సాహంగా ఎదుగుతారని తెలిపారు. ఫెమా కన్వీనర్ ముస్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో విద్యార్థులను అన్ని రంగాలలో నైపుణ్యాలు పెరిగేలా తీర్చిదిద్దడం అభినందనీయం అన్నారు. తల్లిదండ్రులు ఈ పాఠశాలకు తమ సంపూర్ణ సహకారాన్ని ఇకముందు కూడా అందించి పాఠశాల యాజమాన్యానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు కాంతారావు , విద్యావేత్త నాగ ప్రవీణ, పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సభలో ఇన్స్పైర్ సైన్స్ ఎక్స్పో , క్రీడా పోటీలు , పాఠశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు అతిథులు బహుమతులు అందించారు. అదేవిధంగా తల్లిదండ్రులకు గ్రాండ్ పేరెంట్స్ కు నిర్వహించిన క్రీడా పోటీల విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. సబానంతరం అయోధ్య రామాలయం ప్రతిష్టాపన ఉత్సవ నృత్య రూపకం ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. జానపద, గిరిజన సాంప్రదాయ పాశ్చాత్య నృత్యాలు అందరినీ హుషారెత్తించాయి. ఈ వార్షికోత్సవాన్ని పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య, పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య లు పర్యవేక్షించారు.

# మధిర టౌన్లో చోరీ కేసును ఛేదించిన పోలీసులు

- మధిరకు చెందిన ఇద్దరు దొంగలు అరెస్ట్
- ఒక బైక్‌తో పాటు రూ.22500 నగదు స్వాధీనం
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన సీఐ మధు
- నేరాల కట్టడికి సీసీ కెమెరాలు ఏర్పాటు :సీఐ



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** అంబేద్కర్ సెంటర్ వద్ద ప్రభంజన్ మెడికల్ షాపులో జరిగిన చోరీ కేసును పోలీసులు చెందించారు.. దీంతోపాటు విజయవాడ సత్యనారాయణ పురం పోలీసు స్టేషన్ పరిధిలో బైక్ దొంగిలించి నిందితులు మధిర లో తిరుగుటుండగా ఎస్సై సంధ్య వాహనాల తనిఖీ చేయగా  అనుమానం తో అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు సీఐ తెలిపారు. ఈ రెండు చోరీలుకు పాల్పడినది మధిరకు చెందిన ఇద్దరు వ్యక్తులు. నిందితుల వద్ద నుండి ఒక బైక్ తో పాటు రూ. 22500  నగదు స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసినట్లు మీడియా సమావేశంలో సిఐ మధు తెలిపారు. ప్రజలే ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీఐ మధు విజ్ఞప్తి చేశారు. తక్కువ సమయంలోనే చోరీ కేసును చెదించిన ఎస్సై సంధ్యతో పాటు సిబ్బందిని సీఐ మధు అభినందించారు. ఈ సందర్భంగా వరుస దొంగతనాల పై విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ ఇకనుంచి మధిర పట్టణంలో ముమ్మరంగా పోలీస్ గస్తీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు పెట్రోలింగ్ ముమ్మరంగా ఉంటుందని తెలిపారు. హిజ్రాలపై వస్తున్న విమర్శలకు వారికి తగిన కౌన్సిలింగ్ ఇస్తామన్నారు. వారి ఆగడాలు ఆగకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయి లాంటి మాదకద్రవ్యాలపై రోజు నిఘా ఉంటుందన్నారు.

# గ్రేహౌండ్స్ ప్రత్యేక శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ




**కొత్తగూడెం, కెరటం న్యూస్ ప్రతినిధి:** జిల్లా పోలీస్ సిబ్బందికి వారం రోజులపాటు జరిగిన గ్రేహౌండ్స్ ప్రత్యేక శిక్షణా ముగింపు కార్యక్రమం ఈ రోజు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ శిక్షణను సుమారుగా 150 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది పొందారు. ముందుగా ఓఎస్డి సాయి మనోహర్ గారు పోలీస్ అధికారులకు, సిబ్బందికి వారం రోజులు పాటు జరిగిన ఈ శిక్షణ షెడ్యూల్‌ను ఎస్పీ గారికి వివరించారు. అనంతరం ఎస్పీ గారు ఈ శిక్షణలో వారం రోజులుగా పాల్గొని నేర్చుకున్న కొత్త విషయాలను గురించి మెలకువలను గురించి అధికారు లను, సిబ్బందిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. జిల్లా పోలీసు అధికారులకు, సిబ్బందికి వారం రోజులు పాటు ప్రత్యేక శిక్షణను అందించిన గ్రేహౌండ్స్ ట్రైనింగ్ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు, చెక్పోస్ట్‌ల వద్ద విధులు,వాహనాల ముమ్మర తనిఖీ మరియు ఇతర పోలీస్ సంబంధిత విధుల నిర్వహణ కొరకు ఈ ప్రత్యేక శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం రోజువారి వీధులకు సంబంధించి అధికారులు మరియు సిబ్బందికి తలెత్తుతున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నా రు. అట్టి సమస్యలను వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని వారికి తెలియజేసారు. పోలీస్ శాఖలో బాధ్యతగా,నిబద్ధతో పనిచేసే ప్రతి ఒక్కరికి గుర్తింపు లభిస్తుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్,ఆపరేషన్స్ ఆర్ఐ లాల్ బాబు మరియు ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోండి : డాక్టర్ వీరబాబు




**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ హెచ్ వీరబాబు ఆధ్వర్యంలో ఈరోజు వంగవీడు గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ హెల్త్ క్యాంప్ నందు జ్వరంతో బాధపడుతున్న వారికి, అధిక రక్తపోటు, షుగర్ తో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించి తగిన మందులు, ఆరోగ్య సలహాలు ఇవ్వడం జరిగింది. ప్రజలు తమ ఇళ్లలో నిలువ నీరు లేకుండా చూసుకోవాలని, వాడని సంపులు, గాబులు, కుండలు, టైర్లలో నీరు తీసివేయాలని తద్వారా దోమల పెరుగుదలను ఆపాలని పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ క్యాంపు నందు ఎంఎల్ హెచ్ పీ ప్రదీప్, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎంపీఓ శాస్త్రి, గ్రామ సెక్రెటరీ రాకేష్, ఆశా కార్యకర్త పద్మ పాల్గొన్నారు.

## మాదిగలకు రెండు స్థానాలను కేటాయించాలి

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు వక్కలగడ్డ సోమచంద్రశేఖర్



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** తెలంగాణలో జరిగే పార్లమెంట్ (ఎంపీ) ఎన్నికల్లో మాదిగలకు రెండు సీట్లు కేటాయించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరియు తెలంగాణ మాదిగ రాజకీయ పోరాట వేదిక చైర్మన్ వక్కలగడ్డ సోమచంద్రశేఖర్ కాంగ్రెస్ అధిష్టానాన్ని డిమాండ్ చేశారు . తెలంగాణలో జరిగే ఎన్నికల్లో కనీసం మాదిగలకు రెండు సీట్లు కేటాయించాలని కోరుతూ రాహుల్ గాంధీకి లేఖ ద్వారా శనివారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలేఖలో తెలంగాణ రాష్ట్రంలో 60 లక్షల పైబడి జనాభాలో 12% కలిగిన మాదిగలకు జనాభా దామాషా ప్రకారం కనీసం వరంగల్ ఎంపీ , కంటోన్మెంట్ లో ఎమ్మెల్యే కు సీట్లలో అవకాశం కల్పించాలని ఆయన పేర్కొన్నారు . సామాజిక న్యాయానికి ప్రాధాన్యత ఇచ్చే కాంగ్రెస్ మాదిగలకు అన్యాయం జరగకుండా చూడాలని కోరారు . పార్టీ కోసం కష్టపడిన మాదిగ నాయకులను గుర్తించి ఎమ్మెల్సీ , నామినేట్ పోస్టులలో తగిన ప్రాధాన్యతను కల్పించి న్యాయం చేయాలని తెలిపారు.